## పత్రికా ప్రకటన

తేది.08.01.2018.

# సెల్‌ఫోన్‌లను దొంగిలించే నిందితుడి అరెస్ట్

***అతని వద్దనుండి సుమారు రూ. 70 వేలు విలువైన 7 సెల్‌ఫోన్‌లు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.08.01.18న భవానీపురం, స్వాతీ థియేటర్ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక వ్యక్తిని గమనించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు సెల్‌ఫోన్‌లను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, రూ.70 వేలు విలువ చేసే 7 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, విధ్యాధరపురానికి చెందిన షేక్ సుభానీ (20) లయోలా కాలేజ్‌నందు బి.ఎస్‌సి, రెండవ సంవత్సరం చదువుతున్నాడు చెడు చావాసాలకు అలవాటు పడి బైకు నడపాలనే కోరిక ఉండటం వలన, ఇంటి దగ్గర తన తండ్రిగారు రోజువారి కర్చుల క్రింద ఇచ్చే నగదు సరిపోక ఈ క్రమంలో తేలికగా డబ్బులు సంపాదించాలని తను చదువు తున్న లయోలా కాలేజీలో బైకు ట్యాంక్ కవరులో పెట్టిన ఒక సెల్‌ఫోన్‌ను మరియు కాలేజీ క్లాసురుమ్ ముందు పెట్టిన సెల్‌ఫోన్స్ కలిగిన బ్యాగ్గును దొంగిలించినాడు.

మరలా విధ్యాధరపురం, చెరువు సెంటర్ వద్ద ఒక హోటల్ ముందు పెట్టిన బైకు ట్యాక్ కవర్‌లో పెట్టినటువంటి సెల్‌ఫోన్‌ను దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.08.01.18న భవానీపురం, స్వాతీ థియేటర్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతన్న నిందితుడుని అరెస్ట్ చేసి, రూ.70 వేలు విలువ చేసే 7 సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--